క్లుప్తంగా

లిట్టిగుడలో కళాజాత



కళాజాతలో పాటల ద్వారా అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అరకులోయటౌన్: మండలంలోని లిట్టిగుడ గ్రామంలో నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో వర్షపునీరు సంరక్షణపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఎన్వైకే జిల్లా అధికారి జి.మహేశ్వరరావు ఆదేశాల మేరకు వర్షపు నీరు ఒడిపిపట్టుకోవడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కళాజాత నిర్వాహకుడు కె.సీమోన్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు పి. నాగబాబు, వై.వెంకటలక్ష్మీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నీటిని రక్షించుకోవలసిన బాధ్యత మరింత ఎక్కువ అవసరమన్నారు.

ఎంఈవో ఆకస్మిక తనిఖీ



పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో రామచంద్రరావు

సాక్షి, పాడేరు: విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఎంఈవో ఎస్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని కాడెలి, గురుపల్లి ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని సూచించారు. నాణ్యమైన భోజనం అందజేయాలన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు డ్యూయల్ డెస్క్‌లు



పాఠశాలకు చేరిన డ్యూయల్ డెస్క్‌లు

రాజవొమ్మంగి: ప్రభుత్వం నాడు–నేడుతో పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో సోమవారం మండలంలోని పలు పాఠశాలలకు అధునాతన డ్యూయల్ డెస్క్‌లు వచ్చాయి. పిల్లలు నేలపైన కాకుండా సౌకర్యవంతంగా కూర్చొనేందుకు బెంచ్, రాసుకోడానికి, పుస్తకాలు ఉంచుకొనేందుకు వీలుగా డెస్క్‌తో కలిపి రూపొందించారు. మండలంలోని 13 ప్రాథమిక పాఠశాలకు తొలి విడతగా 198 డ్యూయల్ డెస్క్‌లు చేరినట్టు ఎంఈఓ సూరారెడ్డి తెలిపారు.

నేడు లబ్బర్తిలో గడపగడపకు

రాజవొమ్మంగి: మండలంలోని లబ్బర్తి సచివాలయ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎరంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాల్లో రామాలయాల నిర్మాణం



ఏజెన్సీలో పర్యటించిన టీటీడీ కమిటీ సభ్యులు

రంపచోడవరం: టీటీడీ ఆధ్వర్యంలో ఏజెన్సీలోని గ్రామాల్లో రామాలయాల నిర్మాణానికి పర్యటిస్తున్నట్లు సీనియర్ నాయకుడు రామకృష్ణదొర తెలిపారు. ఏజెన్సీలో 15 రామాలయాలు నిర్మాణానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు కృషి చేశారన్నారు. టీటీడీ కమిటీతో కలిసి సోమవారం ఏజెన్సీలో పలు గ్రామాలను సందర్శించామన్నారు.ఒక్కో ఆలయ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేస్తుందన్నారు.అన్నవరం దేవస్థానం డైరెక్టర్ పూజ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సుపరిపాలన దేశానికే ఆదర్శం



గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గంగవరంలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

గూడెంకొత్తవీధి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని జెర్రెల సచివాలయం పరిధిలోని కోండ్రుపల్లి, రాళ్లగెడ్డ, రాసకోట, జె.కొత్తూరులో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా ఆయా గ్రామాల్లో 180 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. పీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు శివరత్నం, సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు అడపా లోవకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగెడ్డ ఆనంద్, దేవుడు, చైర్మన్ ప్రసాద్, వైస్ సర్పంచ్ చిన్నతల్లి, నాయకులు గిరిప్రసాద్, రజేశ్, సత్తిబాబు పాల్గొన్నారు

పార్టీలకతీతంగా పథకాలు

గంగవరం: పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 175 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలంలో ఇప్పటివరకు చేపట్టిన పలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ సదుపాయాలను కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలుతో పేదరికం నిర్మూలన సాధ్యమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఇచ్చి, మరలా ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించుకోవాలని కోరారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పావని , గ్రామ సంఘం నాయకులు రమణమ్మ, సత్యవతి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఎమ్మెల్యే ధనలక్ష్మిను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీలు కుంజం గంగాదేవి, రామతులసి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శులు దిండి బాబి, ఏడుకొండలు, మండల పార్టీ ఇన్‌చార్జి రఘునాథ్, మండల ఇన్‌చార్జి మాగంటి శ్రీను, ఆర్ఐ జిలానీ, ఈఓపీఆర్డీ నరసింగరావు, ఏఓ సిద్దేశ్వరరావు, సర్పంచులు రామలక్ష్మీ, రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాల్గుణ



ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాల్గుణ, మాజీ ఎమ్మెల్యే హైమావతి, నేతలు

సాక్షి, పాడేరు: రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని విజయవాడలో సోమవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కలిశారు. ఆయనతో పాటు ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతిదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అరకు నియోజకవర్గ సీనియర్ నేత గంపరాయి సూరయ్యలు కలిశారు.అరకు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం 200రోజుల పాటు విజయవంతంగా నిర్వహించడంపై ఎంపీ విజయసాయిరెడ్డి అభినందించినట్టు ఎమ్మెల్యే పాల్గుణ స్థానిక విలేకరులకు ఫోన్‌లో తెలిపారు. అలాగే ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే పాల్గుణ, నాయకులు కలిశారు.అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలు.పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధి పనులు,పెండింగ్ పనుల మంజూరు తదితర అంశాలను సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే పాల్గుణ తెలిపారు.

మీనామృతం తయారీపై అవగాహన



మీనామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

జి.మాడుగుల: రైతులు విత్తనం వేసిన నుంచి పంట కోత దశకు వచ్చే వరకు అవసరమైన సూచనలు పాటించాల్సి ఉందని ప్రకృతి వ్యవసాయ విభాగ రైతు సాధికారి సంస్థ మండల ఇన్‌చార్జి వెంకట్, ఎం.నిట్టాపుట్టు యూనిట్ ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ తెలిపారు. మండలంలో కోరాపల్లి పంచాయతీ అరగడాపల్లి గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంలో భాగంగా విత్తనం వేసిన నుండి కోత దశ వరకు పాటించే పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే వనరులు ఆవుపేడ, ఆవు మూత్రం, ఆకులతో కషాయాలు, తయారీ చేసి పంటపై పిచికారీ చేసుకుంటే మొక్క ఎదుగుదల, పూతదశ, పిందేదశలో బాగుంటుందన్నారు. అలాగే ఆయా పంటపై మీనామృతం ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అగరడాపల్లి రైతులకు మీనామృతం తయారీ విధానంపై వారు వివరించారు. ఐసీఆర్‌సీలు కొండబాబు,ఇందుమతి,రైతులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు, చిత్రంలో జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: గ్రామలఅభివృద్ధి పనులకు అధికారులు ఆశక్తి చూపించాలని, ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటీసీలతో కలిసి పన చేయాలని ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగంలు అన్నారు. మండల కేంద్రాంలోని ఎంపీడీవో కార్యలయం వద్ద ఎంపిపి కూడా రాజుబాబు అధ్యాక్షన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల అన్ని శాఖల అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామాల్లో ప్రభుత్వం అభివృద్ధి పనులు మంజురు చేసినప్పటికి అధికారులు నిర్లక్ష్యం చేయడంపై సర్పంచ్‌లు, ఎంపిటీసీలు నిలదీశారు. ఎంపిపి, జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వం మంజురు చేసిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. పాఠశాలు, అంగన్‌వాడి కేంద్రాలు మరమ్మతులకు అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామల్లో రోడ్డు సౌకార్యం కల్పించాలని కోరారు. ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామల్లో పర్యటించి సాగునీరు కల్పించేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఎంపిడీవో వెంకటరావుతో పాటు అన్ని శాఖల అధికారులు కోరారు.

రుణ మాఫీ కోసం వినతి

అరకులోయ రూరల్: అర్హులైన డ్వాక్రా సంఘాల మహిళలకు రుణమాఫీ చేయాలని కోరుతూ ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయ తదితరులు ఏపీఎం శెట్టి అప్పయమ్మకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి డ్వాక్రా సంఘ సభ్యులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు. సూర్యకాంతం, వరహాలక్ష్మి పాల్గొన్నారు.

మండల సమావేశం రేపు

పెదబయలు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ అధ్యక్షతన ఉదయం 10 గంటల నుంచి సమావేశం జరుగుతుందని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

జమాల్‌ఖాన్‌కు అభినందనలు



జమాల్‌ఖాన్‌కు అవార్డు అందచేస్తున్న నిర్వాహకులు

చింతూరు: న్యూఢిల్లీలో జరిగిన మూడవ ప్రపంచ స్థాయి సంప్రదాయ వైద్య మహాసభలో చింతూరుకు చెందిన ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సమ్మాన్ అవార్డును బహుకరించారు. పలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ కాంగ్రెస్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలు సోమవారం న్యూఢిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా సంప్రదాయ వైద్యంతో పలు రోగాలను నయం చేస్తున్న జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సమ్మాన్, స్టార్ సిల్వర్ అవార్డులు బహుకరించడంతో పాటు ఘనంగా సన్మానించారు. అవార్డుగ్రహీత జమాల్‌ఖాన్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



పైదిగూడెంలో చేతి పంపు పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ నిరోషా తదితరులు

కూనవరం: వరద బాధితుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న చేతి పంపును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చూచిరేవుల గూడెం సర్పంచ్ తెల్లం నిరోషా అన్నారు. ఆ సచివాలయం పరిధిలోని పైదిగూడెం వరద షెల్టర్‌లో (పునరావస కేంద్రం) నూతనంగా ఏర్పాటు చేస్తున్న చేతి పంపు పనులకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఆమె మాట్లడుతూ వరదల సమయంలో పైదిగూడెం పునరావాస కేంద్రానికి వచ్చిన వరద బాధితులు ఎదుర్కొంటున్న తాగునీటికి సమస్య చింతూరు ఐటీడీఏ పీఓ సూరజ్ గనోరే దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి చేతి పంపు మంజూరు చేశారన్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. ఆర్‌డబ్ల్యూస్ జేఈ బానుప్రకష్, పంచాయతీ కార్యదర్శి స్వామి, వీఆర్‌వో జయంతి, సచివాలయం కన్వీనర్లు చిలకం లక్ష్మణరావు, నోముల సత్యనారాయణ, బేతి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం.. జర భద్రం

- గొర్రెల్లో గాలికుంటి వ్యాధి సోకే ప్రమాదం
- అప్రమత్తంగా ఉండాలంటున్న పశు వైద్యులు



గొర్రెలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

ముంచంగిపుట్టు: ప్రస్తుతం వర్షాకాలంలో గొర్రెల్లో గాలికుంటి వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదముందని, గొర్రెల కాపర్లు అప్రమత్తంగా ఉంటూ జీవాల ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని పశు వైద్యులు సూచిస్తున్నారు.మేతకు వెళ్లే గొర్రెల మందలు వర్షాల్లో తడవటం, మురికి కుంటల్లో, నిల్వ ఉన్న నీటిలో అధిక సమయం ఉండటం వలన, చిత్తడి నేలల్లో తిరగడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు. దీనిని ముందుగానే గుర్తించకుంటే మందలోని మిగిలిన గొర్రెలకు సైతం వ్యాపిస్తుంది.

వ్యాధి లక్షణాలు

ఈ వ్యాధి సోకిన గొర్రెలు సరిగా నడవలేక ఇబ్బందులు పడతాయి. సరిగా మేతమేయవు, బరువు తగ్గుతాయి, గిట్టల మధ్య ఎర్రగా కందినట్లు ఉంటుంది. వ్యాధి తీవ్రమైతే గిట్టల మధ్య చీము పట్టి చెడు వాసన వస్తుంది. గిట్టలు ఊడి పోయే ప్రమాదం సైతం ఉంది.

వ్యాధికి చికిత్స

వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే గొర్రెలకు సరైన చికిత్స అందించాలి.వ్యాధి సోకిన గిట్టలను 10శాతం మైలతుతమ్ము ద్రావణంతో కానీ, 10శాతం జింక్ సల్ఫేట్ ద్రావణంతో లేక 5 శాతం ఫార్మలిన్ ద్రావణంతో శుభ్రం చేయాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేయడం వలన ఫలితం ఉంటుంది. వైద్యుల సూచనల మేరకు యాంటీబయాటిక్ మందులను దాదాపు 30 రోజులు వరకు పూతపూయాలి. పశు వైద్యులు, సిబ్బంది గొర్రెలకు వర్షాకాలంలో గాలికుంటి వ్యాధి రాకుండా వేసే పీపీఆర్ వ్యాక్సిన్ ఖచ్చితంగా వేయించాలి.

అప్రమత్తంగా ఉండాలి

గాలికుంటి వ్యాధిపై గొర్రెల రైతులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి.వ్యాధి లక్షణాలు కనిపిస్తే జీవాలను మంద నుంచి వేరు చేయాలి. గొర్రెలను చిత్తడి, నీరు నిలిచే నేలలకు దూరంగా ఉంచాలి. గొర్రెలు పెంచే ప్రదేశాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలి. పశు వైద్య సిబ్బంది సూచనలు తప్పక పాటిస్తే వేగంగా వ్యాధిని నయం చేయవచ్చును.

– ఎం.సౌజన్య దేవి, పశు వైద్యాధికారి, కిలగాడ పశు వైద్య కేంద్రం, ముంచంగిపుట్టు

శివారు గ్రామాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుమలరావు, పక్కన ఎంపీపీ రమేష్

కొయ్యూరు: శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి, చేస్తోందని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. మండల కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎం.భీమవరంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రహదారులు, విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తహసీల్దారు తిరుమలరావు మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులందరికీ ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందేలా చూస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, సర్పంచ్ కుమారి, మండల కన్వీనర్ సుధాకర్, ఈవోఆర్డీ నాయుడు, నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. చీడిపాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, ఎంపీడీవో లాలం సీతయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, ఎంపీటీసీ సభ్యురాలు గంగా భవానీ, కార్యదర్శి శ్రీనివాస్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

108లో ప్రసవం



శిశువుతో తల్లి జ్యోతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి గ్రామానికి చెందిన గర్భిణి చింతల జ్యోతిను జడ్డంగి పీహెచ్‌సీ నుంచి ఏలేశ్వరం సీహెచ్‌సీకు తరలిస్తుండగా ఆదివారం రాత్రి 11 గంటలకు మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. జ్యోతికి ఇది తొలికాన్పు. పురిటినొప్పులతో జడ్డంగి పీహెచ్‌సీకు వచ్చిన జ్యోతిని వైద్యులు పరీక్షించి కాన్పు కష్టమని నిర్ధారించారు. దీంతో ఏలేశ్వరం రిఫర్ చేశారు. కాగా ఏలేశ్వరం సమీపాన సి.రాయవరం వద్దకు వెళ్లేసరికి నొప్పులు అధికం కావడంతో పురుడుపోశారు. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చినట్టు ఈఎంటీ చిట్టిబాబు తెలిపారు. తల్లీబిడ్డ క్షేమంగా వున్నట్టు చెప్పారు.. తదుపరి చికిత్స కోసం వారిని పైలట్ మరిణీరాజు ఏలేశ్వరం సీహెసీకు తరలించారు. ఏఎన్ఎం. లీలావతి ఆశ చంద్రకళ సహాయం అందజేశారు.

కల్వర్టు పనులకు శంకుస్థాపన



రోడ్డు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రాజుబాబు తదితరులు

హుకుంపేట: మండలంలోని తడిగిరి ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులకు ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. తడిగిరిలో రూ.5లక్షల ఎంపీపీ నిధులతో కల్వర్టు పనులు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. గ్రామంలో రోడ్డు నిర్మించినట్టు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ముత్యంగి విశ్వేశ్వరరావు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, సర్పంచ్ పెనుమల రంజిత, ఎంపీటీసీ సభ్యుడు భీమలింగేశ్వరరావు, నాయకుకులు మత్స్యలింగం, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారికి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ తప్పనిసరి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య

చింతపల్లిరూరల్: గిరిజన రైతులు పండించిన పంటలకు ఈ -క్రాప్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ–క్రాప్ నమోదు ప్రక్రియ నేటి నుంచి అమలులోకి వచ్చిందని, గిరిజన రైతులు పండించిన పంటలకు ఈ–క్రాప్ చేయడం ద్వారా వరదలు, ఇతర ఏ కారణాల వలన పంటలు దెబ్బతిన్నా రైతులు నష్టపోకుండా ఉపయోగపడుతుందన్నారు. వరి, మొక్కజోన్న, పసుపు, రాగి మొదలుగు పంటలను ప్రభుత్వం అమలుచేసిన ధరకే విక్రయించుకోవచ్చన్నారు. డీటీ రాజ్‌కుమార్, ఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో గిరిజనులకు మేలు



తడిగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు చిత్రంలో జెడ్పీటీసీ మత్స్యలింగం, తహసీల్దార్ రాజ్యలక్ష్మి



ధ్రువపత్రాలు అందజేస్తున్న చింతపల్లి ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య



లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కుంజం మురళీ తదితరులు

హుకుంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో గిరిజనుల సమస్యలు శాశ్వత పరిష్కారమవుతాయని ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు.

మండలంలోని తడిగిరి సచివాలయ కేంద్రాంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో 433 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. దుర్గంలో డీటీ రంగారావు తదితరులు 650 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఈవోపీఆర్డీ అశోక్, వైఎస్సార్, టీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తెడబారికి సురేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు రంజిత్, రవణమ్మ, ఎంపిటీసీ భీమలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: జగనన్న సురక్ష గిరిజనులకు శ్రీరామరక్ష అని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు,స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతతో కలసి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 14,500 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించామన్నారు. 461 మందికి ధ్రువపత్రాలు అందించారు.డీటీ రాజ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ వెంగల్‌రావు,ఎంపీటీసీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని గొంటువానిపాలెంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, తహసీల్దార్ తాతారావు, ఈవోపీఆర్డీ చిన్నబాబు పాల్గొన్నారు. 541 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

దేవీపట్నం: కొండమొదలు పునరావాస కాలనీలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, ఎంపీడీవో కె.రత్నకుమారి, సర్పంచ్‌లు వేట్ల విజయ, సాధల విజయభాస్కరరెడ్డి, నాయకులు బాబ్జి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.